# సాదాసీదాగా మండల సమావేశం



బెజ్జూర్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రోజా రమణి

బెజ్జూర్, డిసెంబర్ 13 : మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎంపీపీ డోకె రోజారమణి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగినది. ముందుగా వ్యవసాయశాఖ ఏవో రాజుల నాయుడు మాట్లాడుతూ రైతుబంధు డబ్బులు గత ప్రభుత్వ హయాంలో మాదిరిగానే ఎకరాకు రూ.5 వేల చొప్పున ఒక్కో ఎకరం ఉన్న రైతులకు ఖాతాల్లో పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వానకాలం సీజన్ నుంచి ఎకరాకు 8 వేల చొప్పున ఖాతాల్లో జమా కానున్నవని తెలిపారు. ఇరిగేషన్ శాఖలో మండలానికి 5 చెక్ డ్యాంలు మంజూరు కాగా ఎన్నికల నోటిఫికేషన్ ద్వారా పనులు ప్రారంభించడం వీలు కాలేదన్నారు. కానీ త్వరలో పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో మంజూరైన చెక్ డ్యాంలు ఊట్సారంగపల్లిలో2.85 కోట్లు, కుకుడలో 3.14 కోట్లు, బెజ్జూర్‌లో 3.49 కోట్లు, కుశ్నపల్లిలో 3.14 కోట్లు, సుస్మీర్ లో 4.31 కోట్లతో ఈ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై మన ఊరు మన బడి కింద మొత్తం 17 పాఠశాలలను గుర్తించి వాటికి నిధులు మంజూరు చేయడంతో పనులు పూర్తి చేసిన పాఠశాలలు గబ్బాయి, ఎల్కపల్లిలో ప్రారంభోత్సవాలు కూడా చేపట్టామని కుశ్నపల్లి, బెజ్జూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉర్దూ పాఠశాలల్లో పనులు పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగితా పాఠశాలల్లో పనులు కొనసాగుతునుట్ల ఎంఈవో రమేశ్ బాబు తెలిపారు. తునికాకు రాయల్టీ డబ్బులను ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్నవాటిని గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో కూలీలకు చెల్లించినట్లు ఎఫ్‌బీవో శ్రీధర్ తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం పులుల సంచార సమయం కాబట్టి ఈ రెండు నెలల పాటు అటవీ ప్రాంతాలకు వెళ్లే వారితో పాటు అటవీ సమీపంలోని వ్యవసాయ క్షేత్రాల్లో కూలీలు పత్తి తీయడం , ఇతర పనులకు వెళ్లేసమయంలో గుంపులు గుంపులుగా డప్పు చప్పులతో వెళ్లాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో వన్య ప్రాణులను వేటాడడం సరైనదని కాదని తెలిపారు. అదే విధంగా అటవీ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం చేయకూడదన్నారు. తద్వా సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాల్లో పెరిగే మొక్కలు నిప్పుతో చనిపోవడం వల్ల నష్టం వాటిల్లనుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ బిల్లుల చెల్లింపులో 100 యూనిట్ల లోపు వచ్చిన దానికి ప్రభుత్వం భరించగా అంతకంటే ఎక్కువ బిల్లులు వచ్చినదానికి వినియోగదారులు చెల్లించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు విద్యుత్ ఏఈ అంజల్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఆయా శాఖల అధికారులు వారివారి నివేదికలను చదివి వినిపించిన అనంతరం సభ ముగిసినది. ఈ సమావేశానికి జడ్పీటీసీ పంద్రం పుష్పలత, సింగిల్ విండో చైర్మన్, కుర్సింగ ఓంప్రకాశ్, తహసీల్దారు భూమేశ్వర్, ఎంపీడీవో మాధవి, ఆర్‌డబ్ల్యూ ఏఈలు పృధ్వీరాజ్, అభిలాశ్, పీహెచ్‌ఎన్ కమల, ఏపీవో చంద్రయ్య, ఐసీడీఎస్ సూపర్‌వేజర్ కరుణ, ఏపీఎం భద్రయ్య, ఇరిగేషన్ డీఈ అజయ్, ఎంపీవో రమేశ్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు



దహెగాం: లోహలో దుప్పట్లు అందజేస్తున్న మేనేజర్ కుమార్‌రాజ

## పేదలకు సేవచేయడం హర్షణీయం

దహెగాం,డిసెంబర్13 : పేదలకు సేవచేయండ ఎంతో హర్షణీయమని కొంచవెల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కుమార్‌రాజ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు పుప్పాల శ్రీనివాస్ తన తల్లి పుప్పాల మల్లక్క ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన దుప్పట్లను ఖర్జీ గ్రామపంచాయతీ పరిధిలోని లోహ గ్రామానికి చెందని 40 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు పుప్పాల శ్రీనివాస్ దుప్పట్లు అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకుడు పుప్పాల శ్రీనివాస్, సర్పంచ్ ఎల్కరి సంజీవ్, నాయకులు తుమ్మిడ బక్కయ్య, డుబ్బుల దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## 16న మండల సర్వసభ్య సమావేశం

వాంకిడి,డిసెంబర్ 13 : మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల16న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు ఎంపీపీ ముండే విమలాబాయి అధ్యక్షతన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాల్లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతోపాటు, సమస్యలపై చర్చించునున్నట్లు పేర్కొన్నారు. అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

## ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సన్మానం



రెబ్బెన : ఎమ్మెల్యే కోవ లక్ష్మిని సన్మానిస్తున్న మండల నాయకులు

రెబ్బెన, డిసెంబర్ 13: ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన కోవ లక్ష్మిని, తాజా మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కులను బుధవారం మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిథులు, నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిథులు, నాయకులు ఉన్నారు.

## రెండో దఫా ఉపాధి తనిఖీలు

జైనూర్ నవంబరు 13: ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా మండలంలోని అడ్డేసారా,ఉసేగం, రాశి మెట్ట , పటేల్‌గూడ,మాన్కుగూడ, పవర్‌గూడ,జామ్ని, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ పాల్గొని ఆయా గ్రామపంచాయతీల గ్రామసభలలో ఆమె మాట్లాడుతూ గత 2001 నుంచి 2023 వరకు చేసినటువంటి ఉపాధి హామీ పనుల్లో భాగంగా సామాజిక తనిఖీలు నిర్వహించామని చెప్పారు. ఇదే నెల 14న మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక ఉంటుందని సర్పంచ్‌లు ఫీల్డ్ అసిస్టెంట్లు టీఏలు సామాజిక తనిఖీలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ మండల ఏపీవో నగేశ్ ఆయా గ్రామపంచాయతీల ఎంపీటీసీలు జుగదిరావు గ్రామస్తులు ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కంకలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

కౌటాల, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని స్వయంభూ వెలసిన శ్రీ కేతేశ్వర–కంకలమ్మ ఆలయ హుండీ మంగళవారం రాత్రి లెక్కింపు చేసినట్లు ఆలయ వ్యవస్థాపకుడు, కమిటీ చైర్మన్ సుల్వ కనకయ్య బుధవారం తెలిపారు. ఆలయ హుండీ 91,152, చందాలు 26వేలు వచ్చినట్లు 1,17,152 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం, సోమవారం నిర్వహించిన అంతపెద్ద జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు అధికారులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆయనతో పాటు ఉత్తరప్రదేశ్ బృందావనానికి చెందిన శ్రీ రాధాకృష్ణ తపోవన ఆశ్రమ ట్రస్ట్ పీఠాధిపతి శ్రీ శివరాం స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలో పలువురి చేరిక



వాంకిడి: హమాలీలకు కండువా కప్పి ఏఐటీయూసీలోకి ఆహ్వానిస్తున్న ఉపేందర్

వాంకిడి, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని మార్కెట్ హమాలీ కార్మికులు 30 మంది(సీఐటీయూ)నుంచి (ఏఐటీయూసీ)యూనియన్‌లో బుధవారం కార్యదర్శి బోగే ఉపేందర్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా (ఏఐటీయూసీ)యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షుడుపిడుగు శంకర్‌లు హమాలీలకు కండువా కప్పి (ఏఐటీయూసీ)యూనియన్‌లోకి ఆహ్వానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడు తూ హమాలీ కార్మికుల హక్కులు (ఏఐటీయూసీ)తోనే సాధ్యమన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డ్‌ను ఏ ర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు గుర్తిం పు కార్డ్‌లు ఇవ్వాలన్నారు. హమాలీ కార్మికుల హక్కు ల సాధన కోసం (ఏఐటీయూసీ) అనేక పోరాటాలు, త్యాగాలు చేసిందన్నారు. (ఏఐటీయూసీ) చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై బుధవా రం సీఐటీయూ నుంచి 30 మంది కార్మికులు (ఏఐటీయూసీ)లో చేరారన్నారు. హమాలీ కార్మి కు లు ఎగుమతి, దిగుమతి రేట్లు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల రేట్లకు సమానంగా పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పిడుగు శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాకేశ్, ఆసిఫాబాద్ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.సుధాకర్, కార్యదర్శి సత్తయ్య, నాయకులు టి.సదు, కార్మికులు ఎం. సుధాకర్, సునిల్, ధర్మేందర్, నానాజీ, సురేశ్,సోమయ్య, లాలు, శంకరు, లహన్,భీంరావ్‌సంతోశ్,ప్రవీణ్,దాదాజీ, దిలీప్, పోచయ్య,నాగేశ్, ఆత్మారావు,తులసి రామ్,ధర్మరాజు,దివాకర్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

రెబ్బెన, డిసెంబర్ 13: బ్యాంకు పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గోలేటి బ్రాంచి మేనేజర్ విశ్వప్రసాద్ అన్నారు. ఖైర్‌గూడ గ్రామంలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై రమేశ్ ఆర్గనైజేషన్ కళాజాతా బృందం బ్యాంకు స్కీంలు, పథకాలు, లోన్స్ , ఇన్సూరెన్స్ పథకాలపై మ్యాజిక్ షో, మాటలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సలుగు శ్రవణ్, క్యాషియర్ సురేశ్, సిబ్బంది ఇమ్రాన్, జనార్దన్, ఐకేపీ సిబ్బంది రవి, కృష్ణ గ్రామస్థులు ఉన్నారు.



ఖైర్‌గూడలో బ్యాంకు పథకాలపై అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది

## ఖాదీ మేళాను సద్వినియోగించుకోవాలి



గోలేటి సీఈఆర్ క్లబ్ లో ఖాదీ మేళా ప్రారంభిస్తున్న పీవో ఉమాకాంత్, పీఎం రెడ్డిమల్ల తిరుపతి

రెబ్బెన, డిసెంబర్ 13: గోలేటి పరిసర ప్రాంతాల ప్రజలు ఖాదీ మేళాను సద్వినియోగించుకోవాలని గోలేటి ఓసీపీ ప్రాజెక్టు ఆధికారి ఉమాకాంత్, బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతిలు కోరారు. గోలేటి సీఈఆర్ క్లబ్‌లో బుధవారం వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిస్థాన్ (జమ్మికుంట) వారు ఏర్పాటు చేసిన ఖాదీ మేళా స్టాల్స్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్టాల్స్‌లోని వస్త్రాలను పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 20వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు మోళా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

## కౌటాల తహసీల్దార్‌గా శ్రీపాల్ రెడ్డి



బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ కిరణ్ కుమార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

కౌటాల, డిసెంబర్ 13: కౌటాల తహసీల్దార్‌గా కాగజ్‌నగర్‌లో పనిచేస్తున్న శ్రీపాల్ రెడ్డిని బదిలీ చేస్తూ కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు బుధవారం జీవో విడుదల చేశారు. కౌటాల తహసీల్దార్‌గా ఉన్న కిరణ్ కుమార్‌ను కాగజ్‌గనగర్ తహసీల్దార్‌గా బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో కాగజ్‌నగర్ తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డిని నియమించారు. జిల్లా వ్యాప్తంగా కౌటాల, కాగజ్‌నగర్ తహసీల్దార్‌లను మాత్రమే బదిలీ చేశారు.

**• బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం**

కౌటాల తహసీల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీపై కాగజ్‌నగర్ తహసీల్దార్‌గా వెళ్తున్న కిరణ్ కుమార్‌ను రెవెన్యూ సిబ్బంది బుధవారం శాలువా, పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు. కౌటాలలో ఆయన చేసిన సేవలను, ఆయన మంచి తనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, ఆర్‌ఐ దిలీప్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.